TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 348 | శుక్రవారం 25-07-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.

## మోహన్ భాగవత్‌తో ముస్లిం ప్రముఖుల భేటీ

### రెండు మతాల మధ్య చర్చలు జరగాలని నిర్ణయం

**న్యూఢిల్లీ, జూలై 24:** వివిధ సమస్యల పరిష్కారానికి హిందూ, ముస్లిం మతాల మధ్య చర్చలు జరగాల్సిన అవసరం ఉందని ఇరు మతాల ప్రముఖులు అభిప్రాయపడ్డారు. ఆల్ ఇండియా ఇమామ్ ఆర్గనైజేషన్ గురువారం ఇక్కడి హరియాణా భవన్‌లో నిర్వహించిన సమావేశంలో దీనిపై అంగీకారం కుదిరింది. ఈ సమావేశానికి ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ హాజరయ్యారు. ఆయన వెంట సీనియర్ నాయకులు కృషన్ గోపాల్, ఇంద్రేష్ కుమార్‌లు ఉన్నారు. ముస్లిం పక్షాన 60 ప్రముఖ ఇమామ్‌లు, ముఫ్తీలు, మదర్సాల మోహత్‌మిమ్‌లు పాల్గొన్నారు. మూడున్నర గంటల పాటు చర్చలు కొనసాగాయి. జాతీయ అంశాలపై చర్చలు జరిగాయని ఇమామ్‌ల ఆర్గనైజేషన్ చీఫ్ ఉమర్ అహ్మద్ ఇల్యాసీ చెప్పారు.

## ఇండియా, ఇంగ్లాండ్ మధ్య కీలక వాణిజ్య ఒప్పందం

**న్యూఢిల్లీ :** భారత్-బ్రిటన్ సంబంధాల్లో ఇవాళ(గురువారం) చరిత్రాత్మక రోజు అని ప్రకటించారు భారత ప్రధాని నరేంద్ర మోదీ. చాలా ఏళ్ల కృషి తర్వాత భారత్-బ్రిటన్ మధ్య సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందంపై సంతకాలు జరగడం సంతోషకరమన్నారు. సైబర్ సెక్యూరిటీ అంశాల్లో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతామని మోదీ చెప్పారు. బ్రిటన్, భారత్ భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని కూడా మోదీ తెలిపారు. భారత్‌లో త్వరలో ఆరు బ్రిటన్ వర్సిటీలు తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తున్నాయని ప్రధాని మోదీ చెప్పారు. ఇరుదేశాల సేవల రంగం.. ఆర్థిక, సాంకేతిక రంగాలకు ఊతమిస్తుందని మోదీ అన్నారు. ఈ ఒప్పందం ద్వారా సులభతర వాణిజ్య విధానానికి మరింత ఊతం వచ్చిందని వ్యాఖ్యానించారు. 'ఇరుదేశాల మధ్య ఉపాధి కల్పన అవకాశాలు విస్తృతం అవుతాయి. భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్-2035 లక్ష్యంగా సాగుతున్నాం' అని మోదీ తెలిపారు.

## గర్భిణి అనుమానాస్పద మృతి

### భార్య మృతదేహంతో 3 రోజులు ఇంట్లోనే భర్త

### స్థానికులు గమనించడంతో పరారీ

**బెంగళూరు, జూలై 24:** బెంగళూరు నగర పరిధిలోని హెణ్ణూరు థణిసంద్రలో ఓ గర్భిణి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఆమె మృతదేహంతో భర్త ఇంట్లోనే మూడు రోజులపాటు గడిపాడు. ఆ ఇంట్లోంచి దుర్వాసన రావడంతో స్థానికులు గమనించారు. దీంతో బుధవారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన శివం, ఆయన భార్య సుమన్ ఆ ఇంట్లో నివసించేవారు. శివం పెయింటింగ్ పనులు చేసేవాడు. మూడురోజుల కిందట సుమన(22) అనుమానాస్పదంగా మృతి చెందింది. ఆ రోజు శివం పనుల కోసం బయటకు వెళ్లాడు. భార్య మృతిచెందాక పనులకు వెళ్లాడా, ఆయన వెళ్లాక ఆమె మృతిచెందిందా అన్నది స్పష్టత లేదు. కానీ ఆ మరుసటి రోజు భార్య మృతదేహం వద్దే శివం గడిపినట్లు, అక్కడే మద్యం సేవించి, భోజనం చేసిన ఆనవాళ్లు ఉన్నాయి. మూడో రోజు బుధవారం ఇంటి నుంచి దుర్వాసన రావడం మొదలైంది. దీంతో స్థానికులు ఆ రోజు మధ్యాహ్నం ఇంట్లోకి వెళ్లగా.. శివం ఒక్కసారిగా అక్కడి నుంచి పారిపోయాడు.



# రేవంత్ టీమ్ భేష్!

## కులగణనపై అద్భుతంగా పని చేశారు

- దేశానికే ప్రామాణికంగా తీర్చిదిద్దారు
- సొంత కులం ఒత్తిడిని అధిగమించి సీఎం సాహసం
- ముఖ్యమంత్రిపై రాహుల్, ఖర్గే ప్రశంసల వర్షం
- రిజర్వేషన్లపై 50% సీలింగ్ ఎత్తేయడం ద్వారా హిందూత్వ రాజకీయాలు ధ్వంసం: రాహుల్
- దేశవ్యాప్త కులగణన రాహుల్ సాధించిన విజయం
- సామాజిక న్యాయం 2.0 మొదలైంది: ఖర్గే

**న్యూఢిల్లీ, జూలై 24:** తెలంగాణలో విస్తృత స్థాయిలో, శాస్త్రీయంగా, అర్థవంతంగా కులగణన జరిపిన తీరు దేశానికే ప్రామాణికంగా నిలిచిందని కాంగ్రెస్ అధినాయకత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, ఆయన బృందాన్ని ప్రశంసించింది. తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే పేరిట నిర్వహించిన కులగణన గురించి రేవంత్ గురువారం ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలకు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఇతర పార్టీ నేతలు ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణలో కులగణన జరిపించాలన్న ఆలోచనను రేవంత్‌రెడ్డి కులం వాళ్లు మెచ్చక పోవచ్చునని తాను తొలుత భావించానని, కులగణన ఎలా జరిపిస్తారా? అన్న అనుమానాలు తనకుండేవని రాహుల్‌గాంధీ అన్నారు. అయితే, రేవంత్‌రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు తన అంచనాలను అధిగమించి, ముందుకు వచ్చి కులగణనను జరిపించారని కొనియాడారు. ఏ స్ఫూర్తితో కులగణన జరిపించాలని అనుకున్నామో అదే స్ఫూర్తితో కార్యక్రమాన్ని నెరవేర్చారని ప్రశంసించారు. తెలంగాణలో కులగణన జరిపించిన తీరు సమాజంలో అందరికీ న్యాయం జరిగే దిశన ఒక మైలు రాయిగా నిలిచిందని అన్నారు. ఈ కులగణనను తక్కువ అంచనా వేయడానికి వీల్లేదని, బీజేపీకి ఇష్టమున్నా లేకపోయినా దేశ వ్యాప్తంగా జరిగే కులగణనకు ఇది కొలమానంగా నిలవబోతోందని చెప్పారు. తెలంగాణలో కులగణన ఎలా జరగాలో అధికారులు నిర్ణయించలేదని, ప్రజలందరికీ తలుపులు తెరిచి, ఏమేం ప్రశ్నలు అడగాలో అభిప్రాయాలు కోరారని, చివరకు 56 కీలక ప్రశ్నలు గుదిగుచ్చి వాటికి సంబంధించిన సమాచారం ప్రజల నుంచి సేకరించారని రాహుల్‌గాంధీ తెలిపారు. తమకు అవకాశం లభించలేదని ఎవరు చెప్పినా వారికి మళ్లీ సర్వేలో సమాచారం ఇచ్చే అవకాశాన్ని కొత్తగా కల్పించారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం దగ్గర ప్రస్తుతం 21వ శతాబ్దం డేటా అందుబాటులో ఉందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతీ పౌరుడికి సంబంధించి ప్రభుత్వం తన అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకొనే అవకాశం ఈ సర్వేతో ఏర్పడిందని చెప్పారు. కులం, విద్య, ఆరోగ్యం అంశాల్లో వెనుకబాటుతనం స్పష్టంగా కనిపిస్తోందని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించేందుకు అవకాశం ఏర్పడిందని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఏ రాష్ట్రానికీ తెలంగాణ మాదిరిగా ప్రతీ వ్యక్తికి సంబంధించి అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించగలిగిన శక్తి లేదని చెప్పారు. కులగణన అనంతరం విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించుకోవడం తెలంగాణ వేయబోయే రెండో అడుగని రాహుల్‌గాంధీ అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత బిల్లును రాష్ట్రపతికి పంపిందని, కేంద్రంలోని బీజేపీ సర్కారు పచ్చజెండా ఊపడం లేదని చెప్పారు. 50 శాతం రిజరేషన్ల పరిమితిని ఎత్తేయడం ద్వారానే హిందూత్వ రాజకీయాలను విధ్వంసం చేయడం సాధ్యమవుతుందని ప్రకటించారు. బీజేపీ బిహార్‌లో కులగణన సరైన పద్ధతిలో జరిపించలేదని రాహుల్ అన్నారు. ప్రజలకు తమ పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకోవడం బీజేపీకి ఇష్టం లేదని చెప్పారు. ఓబీసీలు, దళితులు, ఆదివాసులు, ఇతర సాధారణ కులాల స్థితిగతులు కులగణనతో వెలుగులోకి రావడాన్ని బీజేపీ జీర్ణించుకోలేక పోతోందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో భూమి, ఇతర ఆస్తుల కన్నా చదువే సాధికారతకు ప్రధాన సంకేతంగా నిలిచిందని నిపుణుల కమిటీ చెప్పిందని రాహుల్‌గాంధీ ప్రస్తావించారు. హిందీ, ఇతర ప్రాంతీయ భాషలతో పాటు ఇంగ్లిషను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. బీజేపీ నేతల పిల్లలు ఇంగ్లీషు మీడియం స్కూళ్లలో చదువుతున్నా నాయకులు మాత్రం ఇంగ్లీషును వ్యతిరేకిస్తారని చెప్పారు.

## గొడవలను మాకు వదిలేయండి

### రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి కృషి చేయండి

### రాంచందర్‌రావుకు అమిత్ షా దిశానిర్దేశం



హైదరాబాద్/కరీంనగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బీజేపీ నేతల మధ్య ఉన్న సమస్యలను తాము చూసుకుంటామని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. నేతల గొడవలను తమకు వదిలేసి రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని సూచించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాంచందర్‌రావు గురువారం అమిత్ షాతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్ర పార్టీలో ఇటీవలి పరిణామాలు తమ దృష్టికి వచ్చాయని, వాటిని జాతీయ నాయకత్వానికి వదిలేయాల ని అమిత్ షా చెప్పినట్లు బీజేపీ వర్గాల కథనం. బీజేపీకి సానుకూల వాతావరణం ఉందని తమ సర్వేల్లోనూ ఆ విషయం వెల్లడైందని అన్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. పార్టీ తరఫున రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై క్షేత్రస్థాయిల్లో పర్యటించాలని దిశానిర్దేశం చేశారు.

**కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు: డీకే అరుణ**

బీఆర్ఎస్, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు మరోసారి బహిర్గతమయ్యాయని ఎంపీ డీకే అరుణ విమర్శించారు. నాడు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ ఫోన్ ట్యాపింగ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారని, ఇప్పుడేమో.. ట్యాపింగ్ జరిగి ఉంటే తనకు నోటీసులు వచ్చేవి కదా.. అని అంటున్నారన్నారు. గతంలో రేవంత్ చేసిన ఆరోపణలు నాటకమా..? లేక ఇప్పుడు బీఆర్ఎసతో కుదిరిన ప్యాకేజీ డీలే కారణమా..? అనే అనుమానం కలుగుతోందని ఒక ప్రకటనలో విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీని విమర్శించే హక్కు కాంగ్రెసకు, సీఎం రేవంత్‌కు లేదని మాజీ ఎంపీ సీతారాం నాయక్ అన్నారు. గురువారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. బీసీలకు జనాభా ప్రతిపాదికన క్యాబినెట్‌లో చోటిచ్చి రిజర్వేషన్ల బిల్లుపై ప్రధాని మోదీని ప్రశ్నించాలన్నారు.

## మేడారం రైల్వే లైన్‌ను పరిశీలించండి

### కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఎంపీ ఈటల విజ్ఞప్తి



**న్యూఢిల్లీ, జూలై 24:** మేడారం సమ్మక్క-సారక్క జాతరకు సదుపాయాల కల్పనలో భాగంగా రైల్వే లైన్ నిర్మాణానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం పార్లమెంటులోని కార్యాలయంలో కేంద్ర మంత్రితో భేటీ అయి ఆయన వినతిపత్రం అందించారు. అలాగే విధి నిర్వహణలో ఉండగా మరణించిన కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. అయోధ్య ఎక్స్ రోడ్డు వద్ద ఆర్వోబీ నిర్మాణం త్వరగా చేపట్టాలని ఈటల కోరారు.

## అత్యవసరమైతేనే సెలవు

### ఆర్ అండ్ బీ అధికారులకు మంత్రి కోమటిరెడ్డి ఆదేశం



**హైదరాబాద్, జూలై 24:** రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండటంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులను రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి ఆదేశించారు. అత్యవసరమైతే తప్ప సెలవులు తీసుకోవద్దన్నారు. జిల్లాల సూపరింటెండెంట్ ఇంజినీర్లు (ఎస్.ఈ) అందుబాటులో ఉండాలని, క్షేత్రస్థాయిలో ఈఈ, డీ.ఈ, ఏ.ఈల నుంచి ఎప్పటికప్పుడు రహదారులు, బ్రిడ్జిల పరిస్థితులను ప్రతి 3-4 గంటలకోసారి పర్యవేక్షిస్తూ, వివరాలు సేకరించాలన్నారు. ఈ విషయమై రాష్ట్ర స్థాయిలో ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్సీ), చీఫ్ ఇంజినీర్‌లు పర్యవేక్షించడంతోపాటు తనకూ నివేదిక ఇవ్వాలన్నారు. కల్వర్టులు, బ్రిడ్జిలు, నిర్మాణంలో ఉన్న రోడ్లతోపాటు వాగులు పొంగే దగ్గర గల బ్రిడ్జిల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.

# నల్లబాలు ఇంటికి కేటీఆర్

### ప్రశ్నించే వారి గొంతు నొక్కుతున్నారు బెదిరింపులకు భయపడవద్దు

### శశిధర్‌గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి పుట్టినరోజు జరుపుకున్న కేటీఆర్

### కేటీఆర్‌కు సీఎం రేవంత్ శుభాకాంక్షలు

**హైదరాబాద్, జూలై 24:** రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతు నొక్కుతోందని, బెదరింపులకు భయపడవద్దని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మునిసిపాలిటీ పరిధి పోచారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సోషల్‌మీడియా కార్యకర్త శశిధర్‌గౌడ్ (నల్లబాలు) ఇంటికి కేటీఆర్ వచ్చా రు. సామాజిక మాధ్యమంలో సర్కారుకు వ్యతిరేకం గా పోస్టులు పెట్టారంటూ ఇటీవల శశిధర్‌గౌడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. గురువారం తన పుట్టిన రోజు సందర్భంగా శశిధర్‌గౌడ్ ఇంటికి వచ్చిన కేటీఆర్.. ఆయనతో పాటు భార్య స్ఫూర్తి, తల్లి విజయలక్ష్మిలతో మాట్లాడారు. అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకొన్నారు. ఇక్కడే మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నామనే అహంకారంతో ప్రజాసమస్యలపై స్పం దించిన వారిపై కేసులు పెట్టి, బీఆర్ఎస్ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కేసులు పెట్టినా భయపడాల్సిన అవసరం లేదని, కార్యకర్తలను కాపాడుకుంటామని చెప్పారు. ప్రజాసమస్యలపై ప్రశ్నించాలని, అందరికీ అండగా ఉంటామని భరోసానిచ్చారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్యే వివేకాందనగౌడ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితరులున్నారు.

**తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న కేటీఆర్**

పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత, కేసీఆర్, తల్లి శోభమ్మ ఆశీస్సులు అందుకున్నారు. భార్య శైలిమ, కుమారుడు హిమాన్షుతో కలిసి



సిద్దిపేట జిల్లాలోని ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్న కేటీఆర్.. తల్లిదండ్రులకు పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్.. కేటీఆర్‌ను ఆలింగనంచేసుకొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్రంలోని తాజా పరిణామాలపై కేసీఆర్‌తో కేటీఆర్ చర్చించారు. ప్రజల క్షేమం కోసం రాత్రింబవళ్లు పనిచేయాల్సిన అవసరముందని కేసీఆర్ కేటీఆర్‌కు సూచించారని సమాచారం. కాగా, తెలంగాణభవన్‌లో కార్యకర్తల మధ్య కేటీఆర్ భారీ కేక్‌ను కట్‌చేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. తన పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అభిమానులకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. కేటీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని.. భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కల్పించాలని ఆకాంక్షించారు.

## నకిలీ ఓట్లను అనుమతించేదే లేదు

### ఓటర్ల తొలగింపు అబద్ధం: సీఈసీ

### బిహార్‌లో ప్రత్యేక సవరణకు సమర్థన



న్యూఢిల్లీ, జూలై 24: బిహార్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ(ఎస్ఐఆర్)ను ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ గట్టిగా సమర్థించుకున్నారు. నకిలీ ఓటర్లు ఓటేయడానికి అనుమతించే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్రంలో అసలైన ఓటర్లను తీసివేస్తున్నామన్న విపక్షాల ఆరోపణలను ఖండించారు. ఈ ప్రక్రియను దేశవ్యాప్తంగా అమలు చేయబోతున్నట్లు ఆయన తాజాగా ప్రకటించారు. అయితే కర్ణాటకలో ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని.. నూరు శాతం రుజువులున్నాయని.. ఒక నియోజకవర్గంలో వందలు, వేల అదనపు ఓటర్లను చేర్చారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. అయి తే నిరాధార ఆరోపణలు చేయొద్దని, రాజ్యాంగ సంస్థను బెదిరిస్తున్నారని ఈసీ ఆక్షేపించింది. కాగా, బిహార్లో ప్రత్యేక సవరణను నిరసిస్తూ ఇండియా కూటమి ఎంపీలు గురువారం పార్లమెంటు ద్వారం వద్ద వరుసగా నాలుగో రోజూ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రాహుల్ ఈసీపై విరుచుకుపడ్డారు. కర్ణాటకలో ఓ లోక్‌సభ నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. దీనిపై 90 శాతం కాదు.. నూరు శాతం రుజువులు చూపిస్తామని తెలిపారు. అయితే.. రాహుల్ చేసిన ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. నిరాధార ఆరోపణలు చేయడమే గాక.. రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఎన్నికల కమిషన్‌ను ఆయన బెదిరిస్తున్నారని విమర్శించింది.

## అనిల్ అంబానీ సంస్థలపై ఈడీ దాడులు

**న్యూఢిల్లీ, జూలై 24:** మూడువేల కోట్ల రూపాయల బ్యాంకు రుణ మోసం, నగదు అక్రమ చలామణీ కేసు దర్యాప్తులో భాగంగా.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ కంపెనీలు, ఎస్ బ్యాంకుకు చెందిన 35 కార్యాలయాలపై దాడులు చేశారు.

# కాంతి హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్



**తొవ్వ,కేసముద్రం, జూలై 24:**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధి సాయిదుర్గ మార్ట్ ఎదురుగా ఉప్పరపల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన కాంతి హాస్పిటల్ ను గురువారం మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి వైద్య సేవల నిమిత్తం వచ్చే నిరుపేద వారికి అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సామాజిక సేవ సాటి మనిషికి సహాయం చేయాలని ,అత్యంత గౌరవప్రదమైన వైద్య వృత్తిలో మరింత అభివృద్ధి చెందాలని హాస్పిటల్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో హాస్పటల్ యజమాన్యం ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, ఆర్టిఏ మెంబర్ రావుల మురళి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ పీసీసీ సభ్యులు గుగులోత్ దస్రు నాయక్ ,బండారు దయాకర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, హస్పటల్ యజమాన్యం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ మండలస్థాయి వర్క్ షాప్

**-స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీని గెలిపించాలి -మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్**

**బయ్యారం,తోవ్వ,జులై 23.**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎంపీటీసీ,జడ్పిటిసి, సర్పంచ్, వార్డు మెంబర్లలో బిజెపి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని బయ్యారం మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్టీ మోర్చా,రాష్ట్ర ప్రతినిధి శ్రీనివాస్ నాయక్,ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి సేనాపతి మురళి,బయ్యారం మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్,మండల కార్యదర్శి ఊకె రామ్మూర్తి,బిజెపి మండల జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల,కన్వీనర్ తుమ్మల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏ ఒక్క అవినీతి మచ్చ లేకుండా ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాలన కొనసాగిస్తూ,అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో రాష్ట్రాలను ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. తెలంగాణలో అధికార దాహంతో ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తూ గతంలో బిఆర్ఎస్,ప్రస్తుతం అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉచితాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఇప్పటికైనా



అప్రమత్తంగా ఉండి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,నంబూరి రామకృష్ణ,జిల్లా ప్రతినిధి మోకాళ్ళ విశ్వేశ్వర రావు, పొన్నం రామారావు,దాసరి క్రాంతి,దేరంగుల రాంబాబు, అదుపు జై,చాట్ల లక్ష్మీపతి, జగ్రిపోతుల శ్రీనివాస్,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బయ్యారం ఎస్బిఐ బ్యాంకులో బంగారు నగలపై లోన్ కోసం రైతులు ఇబ్బందులు

**-వ్యవసాయ పెట్టుబడుల సీజన్ లో బ్యాంకుల సేవలు అంతంత మాత్రమే.**

**బయ్యారం,తోవ్వ,జులై 24.**
బయ్యారం మండలంలో యూనియన్ బ్యాంక్,గ్రామీణ వికాస్ బ్యాంక్,రైతు సహకార బ్యాంక్,ఎస్బిఐ బ్యాంకులు ఉన్నాయి. మండలంలో పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి పలువురు జీవనాధారం సాగిస్తుంటారు. వారి అవసరాల కోసం బ్యాంకులలో బంగారు నగల పై లోన్ల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతు వ్యవసాయ పెట్టుబడులు కోసం నగదు రాక పడిగాపులు కాస్తూ,తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఏజెన్సీ మండలం కావడంతో సాగు భూమి ఉన్నా,పట్టా పాస్ బుక్ లు రాక రైతులు ప్రయివేటు, బ్యాంకు లను ఆశ్రయించి తమ అవసరాల తీర్చుకుంటున్నారు. బయ్యారం ఎస్బిఐ బ్యాంక్ లో ఈ మధ్య కాలంలో బ్యాంకు మేనేజర్ బదిలీపై వెళ్లడంతో వ్యవసాయ అవసరాల కోసం






రైతులు తమ పెట్టుబడి కోసం 20 రోజుల నుండీ బ్యాంకు ఖాతాదారులు బంగారంపై లోను పొందేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది.

**బ్యాంకు ఖాతా దారుడు: రైతు ఇంద్రారెడ్డి.**
బయ్యారం ఎస్బిఐ బ్యాంకు నందు ఖాతా ఉన్నా,మా వ్యవసాయ పెట్టుబడి కోసం, డబ్బులు బయట దొరకడం లేదని,బంగారంపై రుణం తీసుకునేందుకు గత పది రోజుల నుండి తిరుగుతున్న రుణం పొందలేకపోతున్నా,వ్యవసాగు పెట్టుబడి గగణంగా మారింది. దీనిపై బ్యాంకు క్యాషియర్ నాగరాజును వివరణ కోరగా గతంలో పనిచేసిన మేనేజర్ బదిలీపై వేరే ప్రాంతం వెళ్లారని, రోజు బ్యాంకు లావాదేవీలు నడవడానికి,తాత్కాలిక మేనేజర్ ను బయ్యారం బ్రాంచ్ కు అధికారులు పంపిస్తున్నారని, బంగారంపై లోన్ పొందాలంటే కొత్త మేనేజర్ రావాల్సిందే. నా చేతిలో ఏమి లేదన్నారు.

# పలకరింపులు, పరామర్శలు, పనుల పరిశీలన

- మీకు అన్యాయం జరిగితే నాదే బాధ్యత
- ఏ పార్టీ లేదు,న్యాయం ధర్మం,ఎక్కడ ఉంటే రాజగోపాల్ రెడ్డి అక్కడ ఉంటాడు
- పూర్తిగా అంగవైకల్యం ఉన్న వికలాంగులకు మండలానికి ఒక రిహాబిటేషన్ సెంటర్
- అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ ఇప్పించే బాధ్యత నాది
-. తండాల్లో మార్నింగ్ వాక్ లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





**తొవ్వ,జులై 24.సంస్థాన్ నారాయణపూర్ :**
ఏ పార్టీ లేదు, ప్రభుత్వం తో పనిలేదు న్యాయం ధర్మం ఎక్కడ ఉంటే పేదల పక్షాన నిలబడడానికి మీ రాజగోపాల్ రెడ్డి ముందు ఉంటాడని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండలంలోని డాకు తండా, రాధానగర్ తండా, పోర్లగడ్డ తండాలో ఉదయం మార్నింగ్ వాక్ చేస్తూ తండావాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు . ప్రధానంగా తండాలలో నెలకొని ఉన్న భూ సమస్యలు, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, దశబ్దాలుగా పెండింగ్ లో ఉన్న పింఛన్లు, రోడ్ నెట్వర్క్ సమస్యలు తండావాసులు..ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారుఅర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత నాదని, భరోసా కల్పించారుగిరిజన తండాల్లో రోడ్డు సమస్య తీవ్రంగా ఉందని త్వరలోనే అన్ని తండాలకు లింకు రోడ్లను ఏర్పాటు చేయిస్తానన్నారు..ఇంటిలో కుమారునికి చిన్న ప్రభుత్వ ఉద్యోగం ఉంటే గత ప్రభుత్వం పెన్షన్లు ఇవ్వలేదు. ఈ ప్రభుత్వంతో మాట్లాడి ప్రభుత్వ ఉద్యోగం ఉన్న, తల్లిదండ్రులకు పెన్షన్లు ఇచ్చే విధంగా సీఎంతో మాట్లాడతానన్నారు.. పూర్తిగా అంగవైకల్యం ఉన్న వికలాంగులకు మండలానికి ఒక రిహాబిటేషన్ సెంటర్ ను ప్రభుత్వంతోనైన లేదా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా నైనా త్వరలోనే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో మండల నాయకులు తండవాసులు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# పంది పంపుల వాగు ఉధృతితో రెండు గ్రామాల మధ్య రాక పోకలకు అంతరాయం

**-ముందస్తు జాగ్రత్తలతో అధికారులు**



**బయ్యారం,తోవ్వ,జులై 23.**
మహబూబాద్ జిల్లా బయ్యారం మండలంలోని కోయగూడెం,సుద్దరేవు నుండి కంబాల పల్లికి వెళ్లే ప్రధాన రహదారిపై పంది పంపుల వాగు మసివాగు రెండు పోటెత్తడంతో సుద్దరేవు గ్రామ సమీపంలో ప్రధాన రోడ్డుపై వాగు నీరు పొంగి ప్రవహించడంతో రెండు గ్రామల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న రెవిన్యూ అధికారి తహశీల్దార్ నాగరాజు,సిఐ రవి కుమార్, ఎస్ఐ తిరుపతి బుధవారం మండలంలో వాగుల ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాగు ఉధృతి తగ్గిన తరువాత రాక పోకలు సాగించాలని,రైతులు పొలం పనులకు వెళ్లేందుకు వాగు దాటే ప్రయత్నం చేయరాదని,చేపల వేటకు వెళ్ళి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, గ్రామస్తులకు సూచించారు. రహదారికి అడ్డుగా ట్రాక్టర్ నిలిపి రాక పోకలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది,ఆర్ఐ సందీప్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత్తడి దుంకుతున్న బయ్యారం పెద్ద చెరువు



బయ్యారం,తోవ్వ,జులై 23.
మహబూబాద్ జిల్లా బయ్యారం మండలంలో కాకతీయులనాటి బయ్యారం పెద్ద చెరువు బుధవారం మత్తడి దుంకుతుంది. గత రెండు రోజులుగా ఏజేన్సీ ప్రాంతాలలో ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో పందిపంపుల,మసివాగు, కొంగరవాగు,ఉధృతంగా ప్రవహించడంతో పెద్ద చెరువులో నీటి సామర్థ్యం 16.5 అడుగులకు చేరి అలుగుపై నుండి నీరు పారింది. ఈ నెల 22న చెరువులో నీరు 12 అడుగులకు చేరింది. మంగళవారం వచ్చిన ఒక రోజు వర్షానికి 4.5 అడుగులకు చేరి,మొత్తం 16.5 అడుగుల నీటి సామర్థ్యంతో బయ్యారం చెరువు నిండుకుండలా ఉంది. దీనితో మండలంలో రైతులు తమ వ్యవసాయ పనులలో నిమగ్నమై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# నూతన ఆశ్రమ పాఠశాల భవనాన్ని ప్రారంభించాలి

**సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే,**

**విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటం,**

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతిబాస్,**



**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి జూలై 24,**
మండల కేంద్రంలోని ఎస్సీ ఆశ్రమ పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించాలని డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ వినతిపత్రం ఇచ్చి కోరినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతి బస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్ లో తెల రేషన్ కార్డు పంపిణీ వచ్చిన ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చి గత ప్రభుత్వంలో నిర్మించిన ఆశ్రమ పాఠశాల భవనాన్ని ప్రారంభించాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి ప్రారంభోత్సవం చేసుకుందామని తెలిపినట్లు ఆయన తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇరుకైన గదుల్లో ఎస్సీ బాలికలు చదువు కొనసాగిస్తున్నారని నూతన బిల్డింగ్ కట్టి సంవత్సరాలు గడుస్తున్న అధికారులు పట్టించుకోకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా ఉందని ఆయన తెలిపారు. వర్షాకాలం వచ్చిన తరుణంలో విద్యార్థుల ఇబ్బందులు గుర్తించి వెంటనే నూతన బిల్డింగులోకి మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల కార్యదర్శి కొలిపాక వీరేందర్. గణేష్, సిద్దు, చింటు, భరత్,మహేష్, వినోద్, సాయి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

- బిజెపి చేపడుతున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్
- కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల అమలులో వైఫల్యం
- బిఆర్ఎస్ కాంగ్రెస్ కి ఛాన్స్ ఇచ్చారు..బిజెపికి ఒక్క ఛాన్స్ ఇవ్వండి
- కేసముద్రం మండల ప్రభారి చల్లా ధర్మారెడ్డి



**తొవ్వ, కేసముద్రం, జూలై 24:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్ అన్నారు. గురువారం స్థానిక సంస్థల ఎన్నికల కోసం సన్నాహక కార్యశాల లక్ష్మీ సాయి గార్డెన్ లో బిజెపి పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మేరకు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పట్ల గ్రామాలలో ప్రజలు సానుకూలంగా ఉన్నారని ప్రస్తుతం గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కేంద్ర నిధులతోనే జరుగుతుందన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతి ఒక్కరూ నిత్యం ప్రజలకు అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేసముద్రం మండల ప్రభారి చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి పార్టీ గ్రామీణ ప్రాంతాల్లో బలమైన శక్తిగా అవతరించిందని, స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులంతా సన్నద్ధం కావాలని బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కేసముద్రం మండలంలో ఎంపీటీసీ, జడ్పిటిసి సీట్లను కైవసం చేసుకునే విధంగా బిజెపి పార్టీ నాయకులు పనిచేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల అమలులో వైఫల్యాలు హామీలు అమలు చేయకపోవడంపై ఇంటింటి ప్రచారం చేయాలని సూచించారు. మోడీ ప్రభుత్వం ద్వారా తెలంగాణ గ్రామీణ అభివృద్ధి సహకారమైందని కేంద్రం నిధులు విడుదల చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సరిపోలేక గ్రాంట్లు లేకపోవడం వల్ల తెలంగాణ అంతట అనేక పనులు నిలిచిపోయాయని గ్రామపంచాయతీలు ఇతర స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన విధంగా ఎన్నికల్లో సకాలంలో జరిగినప్పుడే నిధులు అందుతాయని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చారు ఈ ఒక్కసారి బిజెపికి ఛాన్స్ ఇవ్వండి అనే నినాదంతో బిజెపి పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అభ్యర్థించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ కన్వీనర్ గా కొండపల్లి మహేందర్ రెడ్డి బాధ్యత వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శిలు బోగోజు నాగేశ్వరా చారి , బోనగిరి ఉపేందర్ ,గాంతి వెంకట్ రెడ్డి ,బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జ్ చెల్లగొల్ల వెంకన్న, సింగంశెట్టి మధు, మల్యాల రాములు ,బానోత్ సంపత్, జాటోత్ రమేష్, కొంగరి రవీందర్ రెడ్డి ,శ్రీనివాసచారి ,బచ్చు లక్ష్మీనారాయణ , జాటోత్ గణేష్ ,సురేష్ ,గోపాల్ రెడ్డి, పూర్ణకంటి భాస్కర్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పది సంవత్సరాల్లో ఇవ్వలేని రేషన్ కార్డులు నేడు పంపిణీ

**అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు - స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్క వార్డ్ కూడా ఓడి పోరాదు**

**మండలానికి 3925 రేషన్ కార్డులు మంజూరు - డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్**



**తొవ్వా న్యూస్ ప్రతినిధి, కురవి జూలై 24,**

గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలించి ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా కాలయాపన చేసిందని నేడు ఒక కురవి మండలంలో 3925 తెల్ల రేషన్ కార్డులు పంపిణీ జరుగుతుందని డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించి ఒక్క పేదవానికి కూడా ఒక్క తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేక పోయిందని నేడు అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు ఇస్తున్నామని కురవి మండలం లో 3925 తెల్ల రేషన్ కార్డులు పంపిణీ జరుగుతుందని అన్నారు. దోచుకో దాచుకో అన్న చందంగా గత ప్రభుత్వం పాలించిందని గత ప్రభుత్వంలోని నాయకులు కోటరీలు కట్టుకొని ప్రభుత్వ సొమ్మును దోచుకు తిన్నారని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్క వార్డు కూడా ప్రతిపక్షానికి పోకుండా చూడాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని ఆయన అన్నారు. మనం చేసిన పనులు ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాల వివరాలు అధికారుల దగ్గర్నుంచి డాటా తీసుకొని ఇంటింటికి తిరుగుతూ మండలంలో రైతు రుణమాఫీ ఎంత మందికి వచ్చింది ఎన్ని కోట్లు మాఫీ అయ్యింది, ఇందిరమ్మ ఇండ్లు గ్రామంలో ఎవరెవరికి వచ్చాయి. ప్రజలకు వివరిస్తూ చెప్పాలని ఆయన సూచించారు. రెండవ విడతలో పతి ఒక్కరికి ఇండ్లు ఇస్తామని అన్నారు. నియోజవర్గానికి కోట్లాది రూపాయల పనులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నామని అలాగే రైతుబంధు, రైతు బీమా, రైతు భరోసా, 200 యూనిట్ల ఉచిత కరెంటు, నియోజకవర్గానికి 3500 ఇండ్లు మొదటి విడుదల వచ్చాయని అన్నారు. మండలంలోని గ్రామాలకు 650 ఇండ్లు వచ్చాయని శరవేగంతో నిర్మాణాలు చేపట్టారని అన్నారు. బేస్మట్టం కట్టుకున్న వారికి మొదటి విడత బిల్లు లక్ష రూపాయలు పడ్డాయని తెలిపారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో పింఛన్ పెంచేందుకు బడ్జెట్ను రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెల్ల రేషన్ కార్డులు పంపిణీ నిరంతర ప్రక్రియ అని తెలిపారు. బిబిమాజీ జెడటిసి బండి వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. రామసహాయం సురేందర్ రెడ్డి లాగా ఆరోగ్యంగా 100 సంవత్సరాలు జీవించాలని ఎమ్మెల్యే ఆశీర్వదించారు. బిబిమండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ప్రతి ఒక్క కార్యకర్త ఐదు మొక్కలు నాటి కాపాడే విధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో తాసిల్దార్ విజయ. ఎంపీడీవో కే వీరబాబు. ఎంపీ ఓ శంకర్ నాయక్. రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నెల్లూరు రవికుమార్. లక్ష్మీ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం. మాజీ జెడ్పిటిసి బండి వెంకటరెడ్డి. మాజీ ఒడిసి ఎమ్మెల్యే నూకల వేణుగోపాల్ రెడ్డి. ఆలయ చైర్మన్ కోర్ని రవీందర్ రెడ్డి. జిల్లా సీనియర్ నాయకులు బండి లక్ష్మారెడ్డి. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్. మండల ప్రధాన కార్యదర్శి ఆవిరమోహన్రావు. ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్. మండల నాయకులు తవణం సుఖేందర్ రెడ్డి. శ్రీపాద పూర్ణాచారి. అంబటి వెంకటనారాయణ. టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేందర్. మండల యూత్ అధ్యక్షులు డాక్టర్ శరత్. గ్రామ శాఖ అధ్యక్షుడు దొంగల జనార్దన్ రెడ్డి. శ్యామల శ్రీనివాస్. డాక్టర్ వీరన్న నాయక్. బజ్జూరి చైతన్య రెడ్డి. నాయకులు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చెయ్యాలి

**పిఆర్‌సి ని వెంటనే ప్రకటించి అమలు చెయ్యాలి**

**మోడల్ స్కూల్ టీచర్ల వేతనాలు 010 పద్దు ద్వారా చెల్లించాలి**

**తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేష్**



**తొవ్వ, ఇబ్రహీంపట్నం, జూలై 24**

ప్రభుత్వం CPS ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, నూతన పిఆర్సి ని వెంటనే అమలు చేసి ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (%ఢ్రూఖూ%) తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తపస్ సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలోని రెండవ రోజు వివిధ పాఠశాలలో సభ్యత అభియాన్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, %బూూూ% ఉద్యోగులకు సమ్మె కాలపు వేతనాలు వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలతో పాటు పెండింగ్ బిల్లులు చెల్లించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులు స్పందించి తపస్ సంఘ సభ్యత్వం తీసు కొని సంఘంలో సభ్యులుగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ ఇబ్రహీంపట్నం మండల శాఖ అధ్యక్షులు వడ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాపోల్ ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఉదారి నర్సింహా, మండల కోశాధికారి రాము, తపస్ భాద్యులు లలిత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## అకస్మికంగా హాస్టల్ తనిఖీ చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్

**తొవ్వ,కేసముద్రం,జూలై 24:**



కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ గిరిజన ఎస్సీ బాలుర హాస్టలను గురువారం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు ఆయన స్టోర్ రూమ్ , కిచెన్ , త్రాగునీరు, టాయిలెట్స్ తదితర వాటిని పరిశీలించి స్టోర్ రూమ్ లో నిల్వ ఉన్న సన్న బియ్యం ఇతర సరుకులను స్వయంగా పరిశీలించి నాణ్యతను విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని స్వయంగా పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో జాగ్రత్తలుతీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ పీసీసీ సభ్యులు దస్రు నాయక్,బండారు దయాకర్, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేనెల 10న కేసముద్రం స్టేషన్‌లో ముత్యాలమ్మ బోనాలు



**తొవ్వ, కేసముద్రం, జూలై 24:**

వచ్చేనెల 10 న ఆదివారం రోజున కేసముద్రం స్టేషన్లో ముత్యాలమ్మ బోనాల పండుగ నిర్వహిస్తున్నట్లు కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్ తెలిపారు. ప్రతి ఏటా నిర్వహించేగ్రామ దేవత ముత్యాలమ్మ బోనాల పండుగ మహోత్సవం కొరకు అన్ని కుల సంఘాల పెద్దమనుషులు గురువారం సమావేశం ఏర్పాటు చేయనైనదని ఈ మేరకు వాస్తు జ్యోతిష్య పురోహితులు, విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం మండల అధ్యక్షులు ఆరిందుల ప్రభాకరాచార్యులు గ్రామ దేవత ముత్యాలమ్మ బోనాల పండుగ నిర్వహించుటకు ముహూర్తము నిర్ణయించనైనదని ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ముత్యాల నాగమణి శివకుమార్, మాజీ వార్డు సభ్యులు నర్సింగం వెంకటేశ్వర్లు, రవీంద్ర చారి ,టేకుల శ్రీను, యాదగిరి ,మల్లయ్య, కుమార్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**తొవ్వ,కేసముద్రం, జూలై 24:**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి , బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా కేక్ కట్ చేసి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ నజీర్ అహ్మద్,ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరునాయక్,సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సట్ల వెంకన్న, కొమ్ము రాహుల్,మాజీ సర్పంచులు సరిత-రమేష్, ఎన్నమాల ప్రభాకర్,పనికిరా కొమరమల్లు, ఏర్పుల కుమారస్వామి, పార్టీ నాయకులు , కూన భద్రాద్రి,బానోత్ వెంకన్న , ధరావత్ భీమా నాయక్, మాజీ వార్డు సభ్యులు,పార్టీ శ్రేణులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే లక్ష్యం

**డాక్టర్ డి.బాలు నాయక్**







**తొవ్వ, కేసముద్రం, జూలై 24:**

సామాన్య ప్రజలకు అందు బాటులో మెరుగైన వైద్యం అందించాలన్నదే లక్ష్యమని డాక్టర్ డి .బాలు నాయక్ అన్నారు.కేసముద్రం మున్సిపాలిటీ పరిధి సాయి దుర్గ మార్ట్ ఎదురుగా ఉప్పర పల్లి రోడ్డులో గురువారం ంగా కాంతి హాస్పిటల్ ను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని 24 గంటలు అత్యవసర సదుపాయాలు అందుబాటులో ఉంటాయని, విష జ్వరాలు, పాముకాటు, తేలు కాటు, పాయిజన్ కేసులు, అన్ని రకాల వైద్య సేవలు ,ఆరోగ్య పరీక్షలు ,ప్రజల ఒదరికీ అందించాలనే లక్ష్యంతో మెడికల్ ల్యాబ్ , ఈసీజీ తో కూడిన సకల సదుపాయాలు హాస్పటల్లో ఉన్నాయని గ్రామీణ ప్రాంతా లలో అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో కేసముద్రం పట్టణంలో హాస్ప టల్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎక్కువగా గిరిజన ప్రాంతం ఉండ డంతో షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తామని, 65 సంవ త్సరాల పైబడిన వృద్ధులకు ఉచితంగా వైద్య సేవలు, మెడికల్ ల్యాబ్ పరీక్షల్లో పర్సంటేజ్ ,అనాధ పిల్లలకు పూర్తిగా ఉచితంగా వైద్యం చేయబ డునని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఏజెన్సీ మండలంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్యశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మికంగా తనిఖీ



**తొవ్వ,గార్ల జూలై 24**

గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ గార్ల మండలంలో ఆకస్మిక పర్యటనలు చేశారు. మండలంలోని ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్యశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను, హాజరు వివరాలను విద్యార్థుల యొక్క విద్య సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మందుల స్టోర్ గది, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్, సిబ్బంది హాజరు పట్టిక మందుల స్టాక్ వివరాల రిజిస్టర్లను తనిఖీ చేశారు.వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం వైద్య సేవలు అందించాలని వైద్య సేవలను నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. సబ్ సెంటర్ల వారీగా ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను సేకరించి ప్రతీ నిత్యం గమనిస్తూ ఉండాలని వైద్యులకు తెలిపారు. పశు వైద్యశాలను సందర్శించి గ్రామాలలో ఎలాంటి పశు వైద్య సేవలు అవసరం ఉన్న (1962) నెంబర్ లో సంప్రదించాలని నిత్యం సంచార పశు వైద్య వాహనం అందుబాటులో ఉంటుందని అన్నారు. సీజనల్ ప్రభావం దృశ్య పశుసంపదకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ షెడ్యూలు ప్రకారం టీకాలు, వ్యాక్సిన్లు వేయాలని సంబంధిత పశు వైద్యాధికారులకు సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్యా సౌకర్యాలు ఆహార డైట్ మెనూ పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సేవలలో ఎలాంటి జాప్యం లేకుండా పక్కాగా డైట్ మెనూ ప్రకారం రుచికరమైన, పౌష్టికమైన ఆహారాన్ని అందించాలని, డిజిటల్ క్లాసుల ద్వారా విద్యార్థుల యొక్క మేధస్సును వెలికి తీయాలని, ప్రతి సబ్జెక్టు వారీగా విద్యా బోధనలు కొనసాగించాలని, విద్యార్థుల యొక్క మానసిక స్థితిగతులు, నిత్యం పరిశీలించాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన సంబంధిత ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. పాఠశాల ఆవరణంలోని కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, తరగతి గదులు టాయిలెట్స్ పరిసరాలను ఎప్పటికప్పుడు సాలిటేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ఆదేశించారు. పాఠశాలకు విద్యార్థుల యొక్క హాజరుశాతం పక్కాగా నమోదుఅయ్యేవిధంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# మాటతప్పం మడమ తిప్పం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం

**- రేషన్ కార్డుల పంపిణీ సభలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**

**- రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ - ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి!**

**- వారంలోగా ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం!**

**- సర్వేల ఆధారంగా సమర్థులకు స్థానిక సంస్థల్లో టిక్కెట్లు**



**తొవ్వ, నెల్లికుదురు, జులై 24**

కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పేది లేదని మడమ తిప్పమని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో స్థానిక తహసిల్దార్ చందా నరేష్ అధ్యక్షతన ఆహార భద్రత కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలకు ఒక్క రేషన్ కార్డు అందించిన దాఖలాలు లేవు అన్నారు. నాటి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి హయాంలోని రేషన్ కార్డుల పంపిణీ ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరిగిందని అదే తరహాలో ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందించడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కారు పనిచేస్తుందన్నారు. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ నేతలకు కార్యకర్తలకు ఉందన్నారు. వచ్చే వారంలోగా స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడ నున్నదని, అందుకు సిద్ధంగా ఉండాలని, పైరవీలకు తావు లేకుండా పార్టీ సర్వేల ప్రకారమే టికెట్లను కేటాయించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, స్థానిక ఎంపీడీవో సింగారపు కుమార్, ఆర్ ఐ రామకృష్ణ, సంబంధిత శాఖ అధికారులు నాయకులు తదితరులున్నారు.

# రామన్నపేట మండల కేంద్రంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జులై 24**

రామన్నపేట మండల కేంద్రంలో సుభాష్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పేదల పెన్నిధి మాజీ ఐటీ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి బాణాకసంచ కాల్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం ,మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, గోరిగే నరసింహ, ఎండి అమీర్, మాజీ సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి ,జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం ,ఎస్కే చాంద్ ,పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ ,వివిధ గ్రామాల అధ్యక్షులు గర్దాస్ విక్రమ్, గంగుల రాఘవరెడ్డి, నాయకులు బండ ఉపేందర్ రెడ్డి ,బొడ్డు అల్లయ్య ,కేస వీరస్వామి, ముప్పిడి దయాకర్ ,జెట్టి శివ ప్రసాద్, బొడ్డుపల్లి రాజు ,కంచి నరసింహ ,ఎడ్ల రామచంద్రారెడ్డి ,మోటి రవీందర్, జాల అమరేందర్ రెడ్డి ,బొలుగుల కృష్ణ ,ఎండి మోసబ్ ,శివరాత్రి కుమార్, ఎండి అంజద్, కడారి శివ, వంగాల యాదయ్య, నోముల సైదులు, సింగం మల్లేశం, నల్ల సైదులు ,ఎడ్ల సురేష్, వంగాల సంపత్ ,గట్టు శేఖర్, వంగాల బాబు ,కుక్క సాయి, మల్లేశం, రాజు, శ్రీకాంత్ శివ ,గణేష్, సాయి సైదులు ,రాము, శంకర్, సత్తయ్య, యాదయ్య, శ్రీను, వెంకటేశంపాల్గొన్నారు.

## ముత్యాలమ్మగుడికి విరాళం అందజేసిన డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి

**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి :జూలై 24**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో అరూరు గ్రామ పంచాయతీ పరిధిలోని,అప్పా రెడ్డిపల్లి గ్రామంలో ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి గతంలో 50000 వేల రూపాయలు,గురువారం నాడు, 25, 116 రూపాయలు, మొత్తం75,116 రూపాయలు గ్రామ ప్రజలకు డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి విరాళం అందజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ,మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు,మచ్చ గిరి గుట్ట డైరెక్టర్ కోడితల కరుణాకర్ , కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మహిపాల్ రెడ్డి,పోలపాక నరసింహ,సెవధల్ ఉపాధ్యక్షుడు కోపుల బాలరాజు,పాల సంఘం డైరెక్టరులు రెబస్ సత్తయ్య ,దమెర అంజయ్య,జినుకల మల్లేష్,మర్రి ముత్యాలు,చిలకమరి శ్రీనివాస్ చారి, సుక్క చెన్నయ్య,గాదె లింగయ్య,సుక్క శ్రీకాంత్, పెద్దిటి సతి రెడ్డి, పెద్దిటి మంజుల,జినుకల బాలరాజు ,బాలనరసింహ ,కసిరబోయిన నరసింహ, కోలూరి రామచంద్రం,జినుకల రాజు, కసిరబోయిన మహేష్ , బుర్ర శ్రీకర్, ఎర్ర సాయి, బుర్ర. శివ,స్వామి,జినుకల యాదయ్య, బతిని వెంకట్, ఆకుల మచ్చగిరి, జక్కుల ఐలయ్య,సంగి శంకరయ్య , నాగయ్య మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాసరట్రిబుల్ ఐటికి ఎంపికైన మేచరాజుపల్లి విద్యార్థినిసముద్రాల మాధవి

### అభినందించిన పాఠశాల అధ్యాపక బృందం ,విద్యా కమిటీ

**తొవ్వ, నెల్లికుదురు, జూలై 24**



మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి లో అత్యుత్తమ ఫలితాలు సాధించి మండల స్థాయిలో ప్రథమ ర్యాంకు పొందిన సముద్రాల మాధవి ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన బాసరట్రిబుల్ ఐటీ ప్రవేశ పరీక్షలో అర్హత పొంది సీటు సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె మంగతాయి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలతో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యా కమిటీ చైర్మన్ పెరుమాండ్ల కవితలు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## గిరిజనేతర రైతులకు భూ హక్కు పత్రాలు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి



**బయ్యారం,తోవ్వ,జులై 24.**

మండలంలో అభివృద్ధి పనుల్లో భాగంగా గురువారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బయ్యారం పర్యటన సందర్భంగా నారాయణపురం గ్రామంలో గిరిజన,గిరిజనేతర రైతులకు భూములకు సంబంధించిన హక్కు పత్రాలు కల్పించాలని,సాగు రైతులకు పట్టాపాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ రైతు భరోసా నిధులు కూడా విడుదల చేయాలని 70 సంవత్సరాల నుంచి గిరిజనేతరులు ఈ ప్రాంతంలో నివసిస్తున్నారని ,భూములకు హక్కు పత్రాలు కల్పించాలని, గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీల,ఇందిరమ్మ ఇండ్ల సమస్యలను తెలియజేస్తూ ఎమ్మెల్యే కువినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలోజె. గణేష్,జె.వంశి,కోటి,జవాజ మల్లేశ్వరి, సాగర్, సురేష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**బయ్యారం,తోవ్వ,జులై 24.**

బయ్యారం మండలంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ బయ్యారం మండల అధ్యక్షుడు తాత గణేష్ ఆద్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు పార్టీ శ్రేణులు బయ్యారం బస్టాండ్ సెంటర్ సమీపంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు పాల్గొన్నారు.అనంతరం బయ్యారం,గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అన్ని రంగాలలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని,ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేరలేదని,గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో అనేక సంక్షేమ పథకాలను వదిలివేసి,తమ మార్కు కోసం,అమలు కాని హామీలను ప్రకటించి గద్దెను ఎక్కారని, రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ,ఇరుప రాజేష్,మమత,సంపత్,శ్రీను, లక్ష్మణ్ నాయక్,రావురి శరత్,సింగారం శ్రీను,రాము,ప్రవీణ్, యాకయ్య, గంగావతి రవి, చెరుకుపల్లి గోపి,రాజ్ కుమార్ భానోత్,మంజు,భూక్యా రవి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఫలహారపు బండి ఊరేగింపు

### హాజరయున సినీ నటుడు సుమన్, జయలలిత

**తొవ్వ,డెస్క్,జులై 24**



పాతబస్తీ గొల్లకిడికిలోని శ్రీబంగారు మైసమ్మ దేవాలయంలో 18 వ వార్షిక బోనాల ఉత్సావాలలో భాగంగా అమ్మవారి ఘటం, ఫలహారపు బండి ఊరేగింపు ఆలయ పుర వీధుల గుండా అంగరంగ వైభవంగా సాగింది. ఈ సందర్భంగా సినీ నటుడు సుమన్, సినీ ఆర్టిస్ట్ జయలలితలు అమ్మవారి ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఫలహారపు బండి ఊరేగింపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పుస్తె శ్రీకాంత్, శ్రీబంగారు మైసమ్మ దేవాలయం చైర్మన్ గుడ్ల శ్రీను, సలహా దారులు ఎస్. శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## సైదాబాద్ జైల్ గార్డెన్ లోని జువెనైల్ హెూం నుంచి ఐదుగురు బాలురు పరార్

**తొవ్వ : 24 జులై,ఎల్బీనగర్ ప్రతినిధి**




వివరాల్లోకి వెళితే హైదరాబాద్ నగరంలోని సైదాబాద్ జైల్ గార్డెన్ లోని జువెనైల్ హెూం నుంచి ఐదుగురు బాలురు పరారయ్యారు .ఈనెల 21న రాత్రి ఈ ఘటన చోటుచేసుకోగా గురువారం వెలుగులోకి వచ్చింది. 16-17 ఏళ్ల వయసున్న వీరిలో ఇద్దరు ఏపీకి చెందినవారు కాగా,ముగ్గురు తెలంగాణ వాసులు. రాత్రి భోజన సమయంలో సిబ్బంది కళ్లుగప్పి ఈ ఐదుగురు బాలురు గ్రౌండ్ ఫ్లోర్ నుంచి మొదటి అంతస్తుకి వెళ్లారు. వీరి కదలికలు సిబ్బందికి కనబడకుండా మరో ఇద్దరు అడ్డుగా నిల్చున్నారు. దీంతో పథకం ప్రకారం మొదటి అంతస్తులోని గేటు తాళం విరగొట్టి పైనుంచి దూకి పారిపోయారు.వీరి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**తొవ్వ, ప్రతినిధి, నెక్కొండ, జూలై, 24:**
ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ నెక్కొండ పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం నెక్కొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు,కేడీ,డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాద పూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది” అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ ,నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్, ఎస్.ఐ మహేందర్ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపు బిజెపిదే

## మదన్ నాయక్ - BJYM రాష్ట్ర కార్యదర్శి

**తొవ్వ, నర్సింహులపేట. జులై. 24**
మహబూబాబాద్ జిల్లా నరసింహుల పేట మండలంలో మండల అధ్యక్షుడు సతీష్ గారి అధ్యక్షతన స్థానిక ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎం పీ టి సి మదన్ నాయక్ హాజరై మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక నిధులు ఇచ్చింది... ప్రతి గ్రామాల్లో సీసీ రోడ్డు నుంచి మొదలుపెడితే స్తంభాలకు వెలిగే వీధి దీపాల వరకు నిధులు ఇచ్చింది నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం... 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని టిఆర్ఎస్ పార్టీ రాబందుల్లాగా దోచుకున్నది ఆ రాబందులను అధికారం నుంచి దించింది యువకులే..... అలాంటి యువకులే ఈసారి భారతీయ జనతా పార్టీ నుంచి సర్పంచ్ అభ్యర్థులుగా ఎంపిటిసి అభ్యర్థులుగా జెడ్పీటిసి అభ్యర్థులుగా పోటీ చేస్తా ఉన్నారు ప్రజల ప్రక్షమై గ్రామాలను అభివృద్ధి చేయడానికి భారతీయ జనతా పార్టీకి గ్రామాలలో ప్రజలు అవకాశం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు అంతేతప్ప ఆరు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన పార్టీకి ఓటు వేయడానికి ప్రజలు సిద్ధంగా లేరు అని అన్నారు...!!ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్



నెలకుర్తి గోవర్ధన్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు నీలకుర్తి సత్యనారాయణ రెడ్డి, మెరుగు యాకయ్య బూత్‌అధ్యక్షులు బానోత్ రమేష్, శారద రెడ్డి, పొన్నం ఉపేందర్, తాడబోయిన మహేష్, కాలు నాయక్, ఎండి ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల్లో వెల్లివిరిసినఆనందం

## ప్రథమ దశ బిల్లు చెల్లింపులు జరగడం పట్ల వికలాంగ దంపతుల హర్షం



**తొవ్వ, నెల్లికుదురు, జూలై 24**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో భాగంగా మండల కేంద్రమైన నెల్లికుదురుకు ప్రథమ దశలో అర్హులైన 50 మంది లబ్ధిదారులకు గృహాలు మంజూరు చేసింది. ఈ క్రమంలో మొదటి దశలో ఎంపికైన లబ్ధిదారులు గృహాల నిర్మాణం ప్రారంభం చేసి బేస్మెంట్ లెవెల్ పూర్తి చేయడంతో ప్రభుత్వం వారికి బిల్లులు మంజూరు చేసింది.వీరిలో నిరుపేదలైన వికలాంగ దంపతులు బత్తి పట్ల లక్ష్మీ వెంకన్న దంపతులు గత ప్రభుత్వంలో ఎన్నో మార్లు అప్పటి ప్రజాప్రతినిధులైన ఎమ్మెల్యే ఎంపీలకు విన్నవించిన ఫలితం లేకపోవడంతో ప్రస్తుత ప్రభుత్వంలో మంజూరు చేయాలని స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కు విన్నవించగా వెంటనే స్పందించి వారికి ఇందిరమ్మ గృహాన్ని మంజూరు చేయడం జరిగింది అందులో భాగంగా ప్రథమ దశ బిల్లు పొందడంతో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ మండల నేతలకు వారు స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మద్ది రాజేష్ పటేల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్, సీనియర్ నాయకులు పులి వెంకన్నలు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నియమావళి ప్రకారం ప్రతి లబ్ధిదారునికి బిల్లులు చెల్లించడం జరుగుతుందని ఆందోళన చెందకుండా ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధన మేరకు గృహాన్ని పూర్తి చేసుకోవాలని కోరారు. స్థానిక శాసనసభ్యులు సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి యాకయ్య గౌడ్ స్థానిక నేతలు వెన్నం క్రాంతి రెడ్డి, కొంపెల్లిశ్రీశైలం యాదవ్, హెచ్ మల్లేష్, శ్రీకాంత్ తదితరులున్నారు.

# సంక్షేమ పథకాల సారథి కేటీఆర్ జన్మదినం

## తెలంగాణ రాష్ట్ర ప్రజల పండుగ దినం - మండల అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి

**తొవ్వ, నెల్లికుదురు, జూలై 24**
గత ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలను రూపకల్పన చేసిన మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం తెలంగాణ రాష్ట్ర ప్రజల పండుగ దినమని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి అన్నారు. గురువారం బారసా పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు, అనంతరం రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు భూక్య బాలాజీ నాయక్, మండల అధ్యక్షులు కాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీలఫోరం మాజీ మండల అధ్యక్షులు బత్తినిఅనిల్ గౌడ్ ల తో కలిసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ సారాథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. రైతుబంధు, రైతు బీమా, సాగునీరు, త్రాగునీరు, పెన్షన్ల పెంపు, కెసిఆర్ కిట్లు, మిషన్ కాకతీయ తో చెరువుల మరమ్మత్తులు చేపట్టిన ఘనత కెసిఆర్ కేటీఆర్ లకే



దక్కుతుందన్నారు. 20 నెలలు గడిచిన వర్షాలకు గండ్లు పడిన చెరువులను పూడ్చలేకపోతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బారాస అభ్యర్థుల గెలుపు ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, మాజీ మండలాధ్యక్షులు గుగులోతు బిక్కు నాయక్, నాయకులు కనకం మహేందర్, బొమ్మ ర ఎల్ల గౌడ్, గడ్డల రాము పట్టణ శాఖ అధ్యక్షులు గొట్టిముక్కుల ఆదిరెడ్డి, సీనియర్ నేత వీరగాని మల్లేశం గౌడ్, బొజ్జ నాయక్, వరి పల్లి వెంకటేష్, తదితరులున్నారు.

# ప్రతి కార్యకర్తని కంటికి రెప్పలా కాపాడుకుంటా

## రాణా ప్రతాప్ రెడ్డి

**తొవ్వ, ప్రతినిధి, చెన్నరావుపేట, జులై, 24,**



చెన్నారావుపేట మండలం కోనాపురం, కాల్ నాయక్ తండా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈదుల శ్రీకాంత్ ,లావుడ్యా సుమన ,లావుడ్య వెంకటేష్,గుగులోత్ వీరన్న,బానోత్ రమేష్,బానోత్ నవీన్ గార్లు ..%దీజీవీ% జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు గారి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్. అధ్యక్షతన సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు%ొ%.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీలపై విసుగు చెంది రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ మాత్రమే ప్రత్యాయమని గ్రహించి పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు.గతంలో ప్రభుత్వలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేస్తున్నా రెండు పార్టీలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబెర్ దుంకదువ్వ. రంజిత్ ,మండల ప్రధానకార్యదర్శులు మురహరి విజయ్.కిసారి సాంబరాజు గారు, గుగులోత్,వీరు,బానోత్ రాజు,దరంసోత్ మహేందర్,కృష్ణ, బాస రోహిత్,తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్, గంజాయి వంటి మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

## చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి

**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జులై 24**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం పరిధిలోని బోగారం గ్రామంలోని వివేకానంద విగ్రహం వద్ద రామన్నపేట సి ఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో చైన్స్ స్నాచింగ్,బెట్టింగ్, గంజాయి వంటి మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలలో ప్రజలు పనుల నిమిత్తం బయటికి వెళ్లినప్పుడు బంగారం నగలు డబ్బులను భద్రపరచుకోవాలని,మొబైల్ ద్వారా ఫేక్ ఐడీలతో లింకులు వచ్చినట్టయితే ఎవరు కూడా ఓపెన్ చేయకూడదని,మొబైల్లో వచ్చే ఓటీపీలు ఎవరికి చెప్పకూడదని, పనుల నిమిత్తం బయటకు వెళ్లే సమయంలో మెడలో ఉండే నగలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లయితే వెంటనే 100కు సమాచారాన్ని అందజేయాలని, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని, గంజాయి వంటి మత్తు పదార్థాలను ఎవరైనా తీసుకుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అసాంఘిక కార్యకలాపాలకు గ్రామాలలో ఎవరు పాల్పడవద్దని వారు ప్రజలకు తెలియజేశారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**తొవ్వ, నర్సింహులపేట, జులై. 24**



మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుడు ఎండి ఖాజా మియా ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు, రానున్న స్థానిక సంస్థల సమరంలో బి ఆర్ ఎస్ పార్టీ అధిక స్థానాలను గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో బొమ్మగాని వెంకన్న, కొండబత్తిని రమేష్, రిటైర్డ్ టీచర్ ఏర్పుల వెంకయ్య, ఆకుతోట జ్ఞానేశ్వర్, గండి సతీష్ చె న్నబోయిన మంగమ్మ, ధర్మారపు భారతి, పుల్లమ్మ, సమ్మెట శ్రీను, దుండి సారయ్య, యాసారపు సోమయ్య, గడ్డం నర్సయ్య, సామల కుమార్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలోకీ భారీగా చేరిన బిఆర్ఎస్,ఇతర పార్టీ నాయకులు

**బయ్యారం,తోవ్వ,జులై 24.**



బయ్యారం మండలంలోని గంధంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్,ఇతర పార్టీలకు చెందిన 50 కుటుంబాలు ఈ రోజు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్,సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారిని కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమమే ప్రభుత్వం లక్ష్యమని,ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని,ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని కుంటి సాకులు చెప్పడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు.అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కారుపోతుల రామ్మూర్తి సొసైటీ డైరెక్టర్ జూకంటి సీతారాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,యాదవ్ సంగం నాయకులు చిన్నబోయిన వెంకన్న , చీర లింగయ్య, ఎర్రగడ్డ రాములు చిర్ర కొండలరావు ఎర్రగడ్డ శ్రీను ఎర్రగడ్డ రాజేష్ పరిటాల అచ్చయ్య పరిటాల నరేష్ పరిటాల సురేష్ చిన్నబోయిన శివ నరేష్ చిర్ర మల్లేష్ చిన్నబోయిన సత్యనారాయణ శివాజీ వెంకట నరసయ్య చిరపాపారాయుడు చిన్నబోయిన మహేష్ చిన్నబోయిన వేణు భరత్ నవీన్ జయంత్ చరణ్ మహేష్ లక్ష్మి ఎర్రగడ్డ లక్ష్మి స్రవంతి కొండమ్మ ఇందు లక్ష్మి శ్రీలత కోటేశ్వరి అన్నపూర్ణ రేణుక జయమ్మ సామ్రాజ్యం నరసమ్మ దయన్న నరసమ్మ లింగమ్మ త్రివేణి భవాని సంధ్య త్రిష మానస కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146